# ఓవరాల్ ఛాంపియన్ ఎన్నారై వైద్యకళాశాల



**చినకాకాని (గ్రామీణమంగళగిరి):** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య, ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విశాఖపట్టణం లోని ఆంధ్రా వైద్య కళాశాలలో జరిగిన దంత, వైద్య అంతర్ కళాశాలల క్రీడల పోటీల్లో చినకాకాని ఎన్నారై వైద్యకళాశాల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించింది. ఈనెల 11 నుంచి 15 వరకూ పోటీలు జరిగాయి. వాలీ బాల్‌లో ప్రథమ స్థానాన్ని, బాస్కెట్‌బాల్‌లో ద్వితీయ స్థానాన్ని ఎన్నారై కళాశాల జట్లు నిలిచాయి. ఈ కళా శాల విద్యార్థి సంతోష్‌కృష్ణ 100 మీ., 200మీ., డిస్కస్‌త్రో, లాంగ్ జంప్, షాట్‌పుట్ అంశాలలో బహుమతులు సాధించారు. మరో విద్యార్థి వై.మోహన్ 400 మీ., 800 మీ., 1500 మీ. పరుగులో ప్రథమ స్థానాన్ని, 5కె రన్‌లో ద్వితీయ స్థానాన్ని సాధించారు. 4×100 మీ. రిలే పరుగులో యు.సుధాకర్ బాబు, వై.వి.ఎస్. వినోద్, ఆర్.వికాస్‌బాబు తృతీయ స్థానం సాధించారు. పి.వి. సురేష్ డిస్కస్ త్రోలో తృతీయ స్థానాన్ని పొందారు. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాలీబాల్ జట్టులో కె.సంతోష్‌కృష్ణ, ఎస్.అన్వేష్, జి. శ్యాంకిశోర్‌బాబు, వై.వి.ఎస్.వినోద్, డి.ఎ. మణికంఠేశ్వరరావు, పి.సందీప్‌కుమార్, నీలేష్ రంజన్ ఉన్నారు. అదేవిధంగా బాస్కెట్‌బాల్ టీమ్‌లో కె.ఆకర్ష్, కె.సంతోష్‌కృష్ణ, జి.శ్యాంకిషోర్, జె.అభిరామ్, విజవిజయ్‌సాయి, వై.మోహన్, బి.రియో, కె.సుధాకర్‌రెడ్డి, బి.భరత్‌వంశీ, ఎస్.అన్వేష్, పి.సందీప్‌లు ఉన్నారు. వ్యక్తిగత బహుమతులు, వ్యక్తిగత ఛాంపియన్‌షిప్, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థుల బృందాన్ని కళాశాల కార్యదర్శి డాక్టరు మంతెన నరసరాజు, ఎన్నారై అకాడమీ డీన్ డాక్టరు కె.అంజిరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టరు ఎస్.వి.ఎస్. చౌదరి, ఆసుపత్రి పర్యవేక్షక డాక్టర్ కె.బుచ్చిబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టరు జి.వి.నాగిరెడ్డి అభినందించారు.